RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 381 పేజీలు : 6 వెల: రూ : 2 మంగళవారం , 11- జూన్ 2024

# ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మోదీ..

## కిసాన్ నిధి విడుదల చేస్తూ ఫైల్‌పై తొలి సంతకం



ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు స్వీకరించారు . ఢిల్లీలోని సెంట్రల్ సెక్రటేరియట్ సౌత్ బ్లాక్‌లోని పీఎంవోలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధులు విడుదల చేస్తూ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. దీనివల్ల 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందనుంది.బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే రైతు సంక్షేమానికి సంబంధించిన ఫైల్‌పైనే తొలి సంతకం చేసినట్లు తెలిపారు. రైతుల కోసం, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ముమ్మందు మరిన్ని చర్యలు తీసుకోనున్నట్లు ప్రధాని వెల్లడించారు.కాగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ఎన్నికైన విషయం తెలిసిందే. ఆదివారం రాత్రి న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. మోదీ సహా 72 మందితో కేంద్ర క్యాబినెట్ కూడా ఏర్పాటైంది. ప్రధాని, మంత్రులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. 30 మందికి క్యాబినెట్ మంత్రులుగా అవకాశం లభించింది. మరో ఐదుగురిని స్వతంత్ర హోదాతో సహాయ మంత్రులుగా, 36 మందిని సహాయ మంత్రులుగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

# తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్..

## రుణమాఫీ అమలుకు విధివిధానాలు సిద్ధం..!




వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ రైతులకు భారీ శుభవార్త చెప్పేందుకు రేవంత్ రెడ్డి సర్కారు సిద్ధమవుతోంది. ఆగస్టు 15వ తేదీలోపు రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని లోక్ సభ ఎన్నికల్లో పదే పదే ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు.. ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఈ నెస 18న కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో రైతు రుణమాఫీ అమలుకు సంబంధించిన విధి విధానాలను అధికారికంగా ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. దీనితో పాటు.. రాబోయే ఐదేళ్లకు సంబంధించి సంక్షేమ, అభివృద్ధి ప్రణాళికలు ఎలా ఉండాలన్న దానిపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు రూ 2లక్షల వరకు రైతు రుణ మాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వగా.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ప్రతి సభలోనూ ఆగస్టు 15 లోగా రుణమాఫీ అమలు చేస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తూ వచ్చిన విషయం తెలసిందే. ఈ మేరకు.. రైతు రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. రుణమాఫీకి సంబంధించిన వివరాలను అధికారులు సేకరించారు.2019 ఏప్రిల్ 1 నుంచి 2023 డిసెంబరు 10వ తేదీ వరకు రైతులు తీసుకున్న రుణాలకు ఈ మాఫీ వర్తించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రైతుల రుణాలకు సంబంధించిన సమాచారం కోసం బ్యాంకర్లతోనూ అధికారులు చర్చలు జరిపారు. బ్యాంకర్లు ఇచ్చిన డేటా ఆధారంగానే రుణమాఫీ చేయనున్నారు. అయితే.. రుణమాఫీ అమలుకు సంబంధించిన మార్గదర్శకాలపైన అధికారులు ఇప్పటికే సూత్రప్రాయంగా నివేదిక అందించారు. ఈ మార్గదర్శకాలపై ఈ నెల 18న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి అధికారికంగా ఆమోద ముద్ర వేయనున్నారు. గతంలో రుణమాఫీ చేసినప్పుడు కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వర్తింపజేయగా.. ప్రస్తుతం ఎలాంటి నిబంధనలు తీసుకురానున్నారనే అంశంపైనా స్పష్టత రావాల్సి ఉంది.

# తెలంగాణలో రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు..!



హైదాబాద్ : తెలంగాణలోని పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ రోజు ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నాయి రుతుపవనాలు.నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# కేశినేని నాని సంచలన నిర్ణయం..



**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటన**

అమరావతి : వైఎస్సార్‌సీపీ నాయకుడు కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు నాని సంచలన ప్రకటన చేశారు. ఈ విషయాన్ని నాని ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కేశినేని నాని పోటీ చేశారు. కానీ సొంత తమ్ముడు కేశినేని చిన్ని చేతిలో నాని ఓటమి చవిచూశారు. జాగ్రత్తగా ఆలోచించిన తర్వాత తాను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని నాని వెల్లడించారు.నా రాజకీయ ప్రయాణాన్ని ముగించాను. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా విజయవాడ ప్రజలకు సేవ చేయడం అపూర్వమైన గౌరవం. విజయవాడ ప్రజల స్థైర్యం, దృఢసంకల్పం నాకు స్ఫూర్తినిచ్చాయి. వారి తిరుగులేని మద్దతుకు నా కృతజ్ఞతలు. నేను రాజకీయ రంగానికి దూరంగా ఉన్నా.. విజయవాడపై నా నిబద్ధత బలంగానే ఉంటుంది. విజయవాడ అభివృద్ధికి నేను చేయగలిగిన విధంగా మద్దతు ఇస్తూనే ఉంటాను. నా రాజకీయ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. విజయవాడ అభివృద్ధి, శ్రేయస్సు కోసం పాటుపడుతున్న కొత్త ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు" అంటూ కేశినేని నాని ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన సోమవారం స్పందించారు.

# నృత్య తరంగిణి అవార్డు అందుకున్న మోక్షాధృతి



ఘట్ కేసర్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : ఘట్ కేసర్ (10) శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనపరిచి తన నృత్యంతో ఆహుతులు, అతిథులు, గురువులను మెప్పించిన మోక్షాధృతి నృత్య తరంగిణి అవార్డును అందుకుంది. నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తులో తెలంగాణ రాష్ట్ర 10వ వార్షికోత్సవ సాంస్కృతిక సంబురాలు, సరాగాలలో భాగంగా శ్రీ మహతి అకాడమి, తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్ లు సంయుక్తంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలో నృత్య కళాకారులు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలో ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎస్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షాధృతి అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించి నృత్య తరంగిణి అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా నాట్య గురువు డాక్టర్ జాన్సీ రామ్, మహతి అకాడమి చైర్మన్ డాక్టర్ జయశ్రీ శర్మ, తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ సెక్రెటరీ ఎం రామదాసు లు మోక్షాధృతిని అభినందించి అవార్డును అందజేశారు. మరెన్నో వేదికలపై నృత్య పరిమళాలను అందించి మంచి ఉజ్వల భవిష్యత్ కు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన కళాకారులు, నాట్య గురువులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తాం : డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు





ఉప్పల్, జూన్ 10 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ కమిషనర్ బి. ఆంజనేయులు అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కి మొత్తం ప్రజల నుండి నాలుగు ఫిర్యాదులు అందాయి. అందులో మూడు ప్రాపర్టీ టాక్స్ కు సంబంధించినవి కాగా, పద్మావతి కాలనీలో చెట్ల కొమ్మలను తొలగించాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో కాకుండా మిగతా రోజుల్లో కూడా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తలవంతుకు చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ సందర్భంగా నెల రోజులపాటు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించలేదు. మొదటిరోజు నిర్వహించిన ప్రజావాణికి కేవలం నాలుగు ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఈ. ఈ. నాగేందర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ,సురేష్ శానిటేషన్ డి ఈ చందన, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు కక్కిరేణి హరీష్





హబ్సిగూడ, జూన్ 10( వాస్తవ తెలంగాణ ): భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు కక్కిరేణి హరీష్ ఢిల్లీలోని తెలంగాణ పార్లమెంట్ సభ్యులను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలో వచ్చిందని ఇక తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లను కక్కిరేణి హరీష్ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాలకృష్ణ నగర్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి వినతి





**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసిన కాలనీ ప్రతినిధులు**

రామంతపూర్, జూన్ 10 ( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాలకృష్ణ నగర్ సంక్షేమ సంఘం సోమవారం రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు సహకారంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీ ప్రతినిధులు వివరించారు. రోడ్లు డ్రైనేజీ సమస్యల వల్ల తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు చవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ కాలనీ గౌరవ అధ్యక్షుడు జాంగిర్, అధ్యక్షులు కొలి చెల్మా స్వామి, ఉపాధ్యక్షుడు పడిగం నగేష్, ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, కౌసిం గౌడ్, నెమలి శంకరయ్య, రేణుక, ఎల్లమ్మ కాలనీ అధ్యక్షుడు వేణుగోపాల్ చారి కాలనీవాసులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్







చిలుకానగర్, జూన్ 10( వాస్తవ తెలంగాణ ):వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కార్పొరేటర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ వివిధ శాఖ అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా డ్రైనేజ్ సమస్యలు వస-త్తున్నాయని, మంచి నీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, రోడ్ల పైన వర్షం నీరు నిలువ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా విద్యుత్ శాఖ వారు ముందస్తు విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను గుర్తించి తొలగించాల్సిందిగా సూచించడం జరిగింది, అదేవిధంగా తొలగించిన కొమ్మలను ఎటువంటి జాప్యం చేయకుండా వెనువెంటనే తొలగించాల్సిందిగా ఆదేశించడం జరిగింది. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వారికి నాలా పూడికతీత పనులను వెంటనే పూర్తి అయ్యే విధంగా చూడాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యమైన పనులను కాంట్రాక్టర్లతో సంప్రదించి వెంటనే పనులు మొదలుపెట్టే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. శానిటేషన్ డిపార్ట్మెంట్ వారు గార్బేజ్ నిలువలు ఎప్పటికప్పుడు తొలగించాల్సిందిగా ఎప్పటికప్పుడు గార్బేజ్ స్థావరాల్లో తరచూ బ్లీచింగ్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ నిఖిల్ రెడ్డి, ఏ. ఈ రాజ్ కుమార్, జలమండలి అధికారులు డీజీఎం రజనీకాంత్, ఏజీఎం లు సత్యనారాయణ, అసిఫ్ అలీ, శానిటేషన్ డిఈ చందన, సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి,విద్యుత్ అధికారులు ఏఈ నిఖిల్, లైన్ మెన్ బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ నగర్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి వినతి





**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసిన కాలనీ ప్రతినిధులు**

రామంతపూర్, జూన్ 10 ( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాలకృష్ణ నగర్ సంక్షేమ సంఘం సోమవారం రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు సహకారంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీ ప్రతినిధులు వివరించారు. రోడ్లు డ్రైనేజీ సమస్యల వల్ల తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు చవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ కాలనీ గౌరవ అధ్యక్షుడు జాంగిర్, అధ్యక్షులు కొలి చెల్మా స్వామి, ఉపాధ్యక్షుడు పడిగం నగేష్, ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, కౌసిం గౌడ్, నెమలి శంకరయ్య, రేణుక, ఎల్లమ్మ కాలనీ అధ్యక్షుడు వేణుగోపాల్ చారి కాలనీవాసులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ అధికారులు దృష్టి సారించాలి:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







ఉప్పల్, జూన్ 10 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో వ్యాపార సమదాయాలు(మాల్స్) దుకాణాల ఎదుట కొనుగోలుదారులు రోడ్లపై వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయడం మూలంగా అంబులెన్స్ లు సైతం ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుకుంటున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జనాలు పాదచారులు అవస్థలు పడకుండా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ పై నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సోమవారం కుషాయిగూడ పోచమ్మ గుడి నుంచి డీమార్ట్ శివ సాయి నగర్ వాసవి శివనగర్ రహదారిలో స్థానికులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో కాలినడకన పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించడం జరిగింది. వీకెండ్స్ సెలవు దినాలలో ఉదయం సాయంత్రం వేళల్లో కుషాయిగూడ పోచమ్మ గుడి డి మార్ట్ వాసవి శివ నగర్ దారిలో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారని గుర్తించారు. దీంతోపోచమ్మ గుడి డిమార్ట్ వరకు 200 మీటర్ల దారిలో రాకపోకలకు అరగంట పైనే సమయం పడుతుండగా పాదచారులు అడుగు తీసి నడవలేని స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, కుషాయిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, నాగేశ్వరరావు, కనకరాజు గౌడ్, నరసింహారెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కనకయ్య, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లి లో మున్సిపల్ కమిషనర్ పర్యటన



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీలోని చింతలపల్లి గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చావన్ సోమవారం సందర్శించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు తమ సమస్యల గురించి కమిషనర్ కు వివరించారు. అదేవిధంగా గ్రామస్తులు తమ ఇళ్ల పక్కన నీటి కాలువలు ఉండడంతో ఆ నీటి కాలువ నుండి నీరంతా ఇళ్లలోకి చేరుతానంతో తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి మురికి కాలువల వలన మాకు విష జ్వరాలు దోమలు బెడద ఎక్కువ ఉందని మున్సిపల్ కమిషనర్ కు విన్నవించారు అదేవిధంగా మోరలు తీసేవారు సక్రమంగా తీయడం లేదని ఎప్పటికప్పుడు మోరీలు తీపిస్తే బాగుంటుందని కమిషనర్ కు పేర్కొన్నారు.

# పోటుపాలెంలో ఎన్డీయే కూటమి విజయోత్సవ సంబరాలు





మాట్లాడుతున్న గాలి ప్రకాష్ నాయుడు
స్వీట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గూడూరు ,వాస్తవ తెలంగాణ : గూడూరు మండలం పోటుపాలెం గ్రామంలో సోమవారం బిజెపి రాష్ట్ర ఎలక్ట్రికల్ కో కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి, ఎన్డీఏ కూటమి నాయకులు విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. బాణా సంచా, టపాసులు కాల్చారు. నాయకులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా గాలి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ.కేంద్రంలోమూడవసారి నరేంద్ర మోడీ బీజేపీ జెండా ఎగరవేశారన్నారు. ఎన్డీయే కూటమితో దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి ప్రకాష్ నాయుడు, అన్నం రెడ్డి కిరణ్ రెడ్డి, అరికట్ల పద్మయ్య నాయుడు, తిరుపతి జిల్లా ఎలక్ట్రికల్ కో కన్వీనర్ రేనంగి రవి, ఎస్ ఏం భాష, గూడూరు బీజేపీ కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి గుంటపూడి మధు, టీడీపీ నాయకులు మన్నారపు నరేష్ యాదవ్, సంపత్ రెడ్డి, వెంపులూరి సుధాకర్, యద్దల శ్రీనారెడ్డి, గుంటపూడి సుమన్, పల్లం శ్రీనివాస్, జనసేన కోటేశ్వర్ రావు, తిరునమల్లి వెంకటేశర్లు, గిద్దలూరు వెంకయ్య, బల్లి సుధాకర్, అల్లం చంద్రయ్య, అల్లం రమణయ్య, గుంటపూడి మోహన్, గుంటపూడి శ్రీను, బండి పాపయ్య, మారుకొండయ్య, సింగం చెట్టి నాగరాజు, మారుకొండయ్య, బండి పాపయ్య, కోడెకుల అంకయ్య, వెంపులూరి పోలయ్య , జీ. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దయాకర్ జన్మదిన వేడుకలు

## -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు బిజెపి నాయకులు, ప్రముఖులు



శాలువాలు కప్పి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

గూడూరు, వాస్తవ తెలంగాణ : బిజెపి యువ నాయకులు దయాకర్ జన్మదిన వేడుకలను గూడూరు అర్బన్ మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణం సనత్ నగర్ లోని దయాకర్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టి వేడుకలను నిర్వహించారు. అనంతరం దయాకర్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావు, బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సురేష్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు కటికాల సురేష్, శివ, బిజెపి కార్యకర్తలు చిట్టి, గురవయ్య, సురేష్ లు పుష్పగుచ్చాల అందించి,

# గూడూరు లో బాలయ్య బాబు జన్మదిన వేడుకలు.



కేకు కట్ చేసి, బాణా సంచాకాల్చి సంబరాలుచేసిన బాలయ్య అభిమానులు.

గూడూరు, వాస్తవ తెలంగాణ :తిరుపతి జిల్లా గూడూరు పట్టణం లో నందమూరి నటరత్నం, నటసింహం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించడం జరిగింది. గూడూరు సాధుపేట సెంటర్ లో టీడీపీ పార్టీ జెండా స్తంభం వద్ద అభిమానులు బాలయ్య బాబు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, కేకు కటింగ్ చేశారు. జై బాలయ్య జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. కాబోయే మంత్రి అంటూ జయ జయ ధ్వానాలు చేశారు. బాణాసంచాకాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం చాకోలెట్స్, కేకు పంచిపెట్టారు. నాయకులు మాట్లాడుతూ, మా నందమూరి బాలయ్య బాబు, తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, తండ్రి తెలివితేటలూ, రాజకీయ చతురత పుణికిపుచ్చుకొని ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పాటు చేసుకున్న వ్యక్తి బాలయ్య బాబు అన్నారు. రేపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి వర్గం లో మంత్రిగా కూడా ప్రమాణ స్వీకారం చేయబోయే మా బాలయ్య బాబు నిండునూరేళ్ళు సిరిసంపదలు ఆయురారోగ్యాలతో మరెన్నో పదవులు అలంకరించి కలకాలం జీవించాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలలో నరసింహులు నాయుడు, ధనుంజయ, రమేష్ నాయుడు, మోహన్ రెడ్డి, నడిపయ్య నాయుడు, మల్లిఖార్జున రెడ్డి, ప్రసాద్ నాయుడు, చంటి, కుమార్, రామయ్య, రాజా, అంకయ్య, భాస్కర్, బాలకృష్ణ అభిమానులు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

# ఆలూరు కాస్మో పాలిటీన్ క్లబ్ కార్యవర్గ సమావేశం

## నిర్వహించిన క్లబ్ అధ్యక్షులు గుమ్మనూరు శ్రీనివాసులు.







కర్నూలు జిల్లా ఆలూరు జూన్ 10 వాస్తవ తెలంగాణ న్యూస్: సోమవారం
ఆలూరు రోడ్డు భవనాల అధితి గృహంలో విలేకరుల సమావేశం నిరహించిన కాస్మో పాలిటీన్ క్లబ్ అధ్యక్షులు గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ క్లబ్ లో సీనియర్ వయోవృద్ధులు, ఉద్యోగ విరామం పొందిన ఉద్యోగస్తులు, ప్రశాంతంగా మనశ్శాంతిగా,ఉండేవిధంగా ఉండాలిగాని, ఎవరెవరో అక్కడ ఉండి రాజకీయలు చేయడానికి, తాగడానికి కాదు అని హేద్దేవా చేశారు. ఈరోజు క్లబ్ లో ఉండే సీనియర్లకు టీ, కాపీలు, పేపర్ చదుకోవడానికి మెయింటెనెన్స్ చూడడానికి ముగ్గరు మెంబెర్స్ నియమించారు. ఒక నెల తర్వాత క్లబ్ యూనియన్ కమిటీ సమావేశంలో సభ్యుల సలహాలతో, క్లబ్ మరియు కాంప్లెక్స్ మెయింటెనెన్స్ చక్కగ నిర్వహించేవిదంగా చర్యలు తీసుకుంటాము అని కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడు

# మూడోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా,బీజేపీ ప్రభుత్వం స్థాపించినందుకు సోమారపు అరుణ్ కుమార్ లావణ్య ఆధ్వర్యంలో చౌరస్తాలో సంబరాలు.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)అంత్యోదయ స్ఫూర్తితో మూడోసారి భారతదేశ ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా,బీజేపీ ప్రభుత్వం స్థాపించిన%శీ%దుకు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి 8 ఎంపీలు గెలించి మరియు ఇద్దరు ఎంపీలకు మంత్రి పదవులు వచ్చిన సందర్భంగా స్థానిక గోదావరిఖని చౌరస్తాలో సోమారపు అరుణ్ కుమార్ లావణ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి బాణాసంచాపేల్చి సంబరాలు జరుపుకొని స్థానికులకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ లావణ్య మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపి పక్షాన ఉన్నారని,ఇండియా కూటమిని విఫలం అయింది అన్నారు. ప్రజల బలమైన నాయకులు మోడీని ,పెద్దపల్లి లో కూడా 3 లక్షల పై ఓట్లు వేసి నైతికంగా గెలిపి%శీ%చారని అన్నారు, బీజేపీ కి అండగా ఉన్న వోటర మహా శయులకు ,బీజేపీ కార్యకర్తలకు అభిన%శీ%దనలు , కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఎయిర్టెల్ సునీల్,గాదె సురేందర్ ,మింగాని అశోక్,సతీష్ యాదవ్ ,బండారి శ్యామ్,జనగామ కృష్ణ ,ఖాదాసి శంకర్ ,శివకుమార్,గాలిపెల్లి సంపత్ ,సహారా సతీష్ ,మేడి రాజు



,సంపంగి శ్రీనివాస్,కుమారస్వామి,అన్వేష్ కుమార్,మాతంగి వరుణ్,శ్యామ్ రాజ్,అరవింద్ యాదవ్,తాజుద్దీన్,అజయ్,బీమా సుధీర్,మేకల శివ,కచ్చకాయల శ్రావణ్,అందే రాజ్ కుమార్,పంగ రవి,హరికృష్ణ ,ప్రకాష్,బండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గని కార్మికులకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయించాలి.టి శ్రీనివాస్ టీ జి ఎల్ బి కే ఎస్ గౌరవ అధ్యక్షులు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఈరోజు తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఇఫ్టూ ) రాష్ట్ర కమిటీ సమావేశం లో సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎం డి చాంద్ పాషా అధ్యక్షతన జరిగింది.ఈ యొక్క సమావేశంలో %u+ూదీఖూ% (ఇఫ్టూ ) గౌరవ అధ్యక్షులు టి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గని కార్మిక వర్గానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు, బొగ్గు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుతామని తద్వారా కోల్ బెల్ట్ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, కొత్తగా భూగర్భ ఘనులు ఏర్పాటు చేస్తామని అనేక హామీలుఇచ్చి విస్మరించిందన్నారు. ఫలితంగా ప్రజలు గని కార్మికులు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు.గతం నుండి పెండింగ్ లో ఉన్న కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి వాగ్దానం చేసిందని ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయింది. సింగరేణిలో కూడా ఎన్నికలు జరిగి ప్రాతినిధ్య గుర్తింపు సంఘాలుగా ఏఐటీయూసీ ,%×ీఖజ% లు సింగరేణిలో కొనసాగుతున్నాయి. కార్మిక సంఘాలుగా వీరు కూడా మేము గెలిస్తే పెండింగ్ సమస్యలు ఐటి మినహాయింపు, పెరుక్స్ పై జరిగిన కోతను మళ్ళీ ఇప్పించుట, సొంతింటి కల, ఇలాంటి ముఖ్యమైన డిమాండ్లు పరిష్కరిస్తామని కార్మిక వర్గాన్ని నమ్మ బలికారని అన్నారు.గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు రెండు కూడా ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా




ఉన్నాయి. కనుక సత్వరమే కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయించుటకు పూనుకోవాలని కోరుతున్నామన్నారు,ప్రభుత్వం కూడా సత్వరమే తాము ఇచ్చిన హామీల అమలుపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ తగు చర్యలకు పూనుకొని అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాము,లేనిపక్షంలో కార్మిక వర్గంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో %u+ూదీఖూ%, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ, ఉపాధ్యక్షులు ఈ నరేష్,బి అశోక్,టీ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి.
ఎండి జాఫర్,పీ కిష్టయ్య, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఎం కొమరయ్య, జె సంతోష్, ఎస్ మల్లేష్, ఎన్ సి బాబు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లోని పెండింగ్లో ఉన్న పనులను అన్ని పూర్తి చేయగలరు,ఉచిత అంతక్రియల కార్యక్రమాన్ని వెంటనే పున:ప్రారంభించండి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)ఎల్ బి. నగర్ హోటల్ నర్సయ్య ఇంటి నుండీ లక్ష్మి నగర్ మొత్తం రోడ్డులు అధ్వానం గా ఉన్నాయి వెంటనే చర్యలు చేపట్టగలరు పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి,అయిత శివ కుమార్ 32 వ డివిజన్ కార్పొరేటర్,డివిజన్లోని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అని దాదాపుగా ఆరు నెలలుగా ఎలక్షన్ కోడ్ తో అన్ని పనులు పెండింగ్లో ఉన్నాయి ఇకనైనా వెంటనే పనులు ప్రారంభించి ప్రజల అవస్థలను తొలగించాలని అలాగే దాదాపుగా ఆరు నెలలుగా ఆగి పోవడంతో నిరుపేద కుటుంబాలు అంత్యక్రియల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామగుండానికి ఉచిత అంత్యక్రియల కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా ఎంతో కీర్తి వచ్చిందని రామగుండంన్ని ఎన్నో కార్పొరేషన్లు గ్రామపంచాయతీలు స్ఫూర్తిగా తీసుకొని ఉచిత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మనం ఆపడం వల్ల ప్రజల్లో తీవ్ర అసహనం రామగుండం కార్పొరేషన్ పై ఎదురవుతుందని ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాల్సిందిగా కార్పొరేటర్ అయితశివకుమార్ కోరారు

# నాగారం మున్సిపాలిటీ లో ప్రజావాణి షురు.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో ఆఫీసు నందు ప్రజా ప్రయోజనర్థం ప్రజావాణి కార్యక్రమం నాగారం మున్సిపాలిటీ కమీషనర్ రాజేంద్ర కుమార్, చైర్మెన్ ఆద్వర్యంలో ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి లో పలు కాలనీ లలో నుండి పలు సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ఈ సమస్యలను అధికారుల సమక్షంలో దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించే దిశగా పని చేస్తామని కమీషనర్ రాజేంద్ర కుమార్ తెలిపారు.

# ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎం ఆర్





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని డిఎన్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకుల కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# "బడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతులమీదుగా సోమవారం స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లలో చదువుకుంటే యూనిఫామ్ పుస్తకాలు భోజన వసతి అని ఉంటాయని ఆమె తెలిపారు. పిల్లలందరినీ గవర్నమెంట్ పాఠశాలలో చదివించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత ,వేతనాలు పెంచాలని కమీషనర్ కి వినతి పత్రంఅందజేసిన కాంట్రాక్టు ఉద్యోగులు

వాస్తవ తెలంగాణ న్యూస్: నిజామ్ పెట్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రజా వాణి కార్యక్రమము లో నిజాంపేట్ నగర పాలకసంస్థ కాంట్రాక్ట్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణ రావు మరియు మేనేజర్ చంద్ర ప్రకాష్ కి వినతి పత్రం అందజేశారు. ఇట్టి వినతి పత్రంలో నిజాంపేట్ నగర పాలక సంస్థ కార్యాలయం లో గత 10 నుండి 15 సంవత్సరాలుగా బిల్ కలెక్టర్లు, కంప్యూటరు ఆపరేటర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు ఇతర సిబ్బంది పని చేయుచున్నము, తెలంగాణ ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపట్టిననటువంటి ప్రతి పనులలో మున్సిపల్ సిబ్బంది ముందు ఉంటారు , కానీ ప్రభుత్వం గుర్తించడం లేదు అని వాపోతున్నారు.కావున నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేయుచున్న సిబ్బంది కి ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచుతూ ప్రభుత్వం లో విలీనం చేయగలరని మనవి చేసినారు. దీనికి కమిషనర్ అనుకూలంగా స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి పని మీ ద్వారా నే జరుగుచున్నది, మీకు ఉద్యోగ భద్రత



కల్పించుటకు మరియు వెతనములు పెంచుటకు తగిన అధికారికి వినతి పత్రం అందజేస్తాం అని హామీ ఇచ్చినారు.కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ సిబ్బంది, సాయి, రమేష్, శివ, రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రావిశెట్టి మనోహర్ ను పరామర్శించిన రాయల నాగేశ్వరావు



కూసుమంచి వాస్తవ తెలంగాణ :రామిశెట్టి మనోహర్ నాయుడు గారిని పరామర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ది.10.06.2024 ఆనారోగ్యంతో నుండి కోలుకుంటున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు గారిని ఖమ్మం లోని వారి నివాసంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు గారు పరామర్శించారు.

## కామ్రేడ్ పద్మక్కఆశయ సాధన కోసం పని చేద్దాం



ఖమ్మం వాస్తవ తెలంగాణ :కామ్రేడ్ పద్మక్క ఆశయ సాధన కోసం కృషి చేద్దాం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఖమ్మం జిల్లా నాయకుడు మల్లీ దు నాగేశ్వరరావు జీవిత సహర్ని పద్మ గుండెపోటుతో మరణించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు ఇల్లందు మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నర–సయ్య, రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య పద్మ భౌతిక కాయం పై ఎర్రజెండా కప్పి పూలదండలు వేసి విప్ల జోహార్లు అర్పించారు. పద్మ ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ సంఘంలో చురుకైన పాత్ర వహిస్తూ గ్రామంలో అభివృద్ధి విషయంలో ప్రజలకు ఉద్యమ స్ఫూర్తినిస్తూ పార్టీకి ఎనలేని సేవలు చేసిన పద్మ మరణం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరం నష్టమని వారన్నారు.విప్లవద్యమంలో తన భర్త పూర్తి కాలం కార్యకర్తగా జిల్లా నాయకుడిగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాగేశ్వరావు చేశాడని నాగేశ్వరావు కు అండదండలిస్తూ ధైర్యాన్నిస్తూ ప్రోత్సహించేదని గుమ్మడి నరసయ్య అన్నారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా. మద్యపానం వ్యతిరేక ఉద్యమంలో పద్మ పాత్ర మరువలేనిదని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. కమ్మకోమటి నాగేశ్వరరావు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వ–రరావు. నంద్ర ప్రసాద్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్. సిపిఐ రాష్ట్ర నాయకుడు మౌలానా. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య.డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం. మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు సీఈవై పుల్లయ్య. జి రామయ్య. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి. ఝాన్సీ. శోభారాణి. గోకినపల్లి సరోజన. బందెల లలిత.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు. మారుతి మల్లయ్య. వెంకటస్వామి. వీర్ల వెంకట అప్పారావు. పుల్లయ్య. గూగుల్ లో తేజ . పోటు నాగేశ్వరరావు. బానోత్ శంకర్. కొత్తపల్లి వెంకట్ రెడ్డి. రెంటాల యాదగిరి. సోమనపల్లి వెంకటేశ్వర్లు. శీలం పూలమ్మ. గోసు పుల్లయ్య. కుర్ర వెంకన్న. యడ్లపల్లి ఉపేందర్ తదితరులు

## బడీడు పిల్లలను బడుల్లో చేర్పించండి



ప్రభుత్వ పాఠశాల బృందంతో ప్రచారం

హైదరాబాద్, జూన్ 10, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ బండ్లగూడ జాగేర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెనుకబడిన బస్తీ అయిన విశ్వరూపనగర్ లోగల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సేవా విభాగం కార్యకర్తలు బస్తీలోని ప్రతి ఇంటికి వెళ్లి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం భాగ్యనగర్ విభాగ్ సేవా ప్రముఖ భల్లా మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చాదువుకోవడానికి చక్కటి అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. బడిలో చదువుకోవాల్సిన పిల్లలను బడుల్లో చేర్పించాలన్నారు. విద్యనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. బాగా చదువుకోవాలనే ఉన్నత లక్ష్యంతోనే శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, శ్రీ శారదాధామం బాల సంస్కార కేంద్రాన్ని ప్రారంభించిందని తెలిపారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం ప్రాంత సేవా విభాగం బడీడు పిల్లలను బడిలో చేర్పించే ప్రయత్నం చేస్తున్నందులకు ప్రభుత్వ పాఠశాలల బృందం
ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో బస్తీ పెద్దలు చిన్న కేశవులు, సంస్కార కేంద్ర శిక్షక్ జయసుధ, శ్రీ సరస్వతి విద్యా పీఠం ప్రాంత సహ సేవా ప్రముఖ్ గౌరిగారి గంగాధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి.

**ఖమ్మంలో గిరిజనులకు ఐటిడిఏ తక్షణమే ఏర్పాటు చేయాలి.**
**ఈనెల 20, 21న వైరాలో జిల్లాస్థాయి గిరిజన రాజకీయ శిక్షణ తరగతులు**
**జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**

ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని జిల్లాలో గిరిజన అభివృద్ధికి ఐటిడిఎ ను ఖమ్మంలో వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద కార్మిక భవన్ లో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు వెంటనే ఇళ్ల నిర్మాణ పథకం మంజూరు చేసి నిర్మించాలని, గిరిజన తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతి అవకాశాలు కల్పించాలని, పర్మినెంట్ టీచర్ పోస్టులు నియమించాలని డిమాండ్ చేశారు, పోడు సాగు చేస్తున్న రైతుల పట్ల ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు ఒత్తిడి చేయకుండా అటవి హక్కుల చట్టం ప్రకారం అందరికీ హక్కు పత్రాలు పంపిణీ చేయాలని, పోడు



రైతులపై ఉన్న కేసులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థల్లో సర్వేలు చేసి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా కమిటీ సమావేశం తీర్మానం చేసిందని ఆయన తెలిపారు. గిరిజన సంఘం కార్యకర్తలకు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 20, 21న వైరా పట్టణంలో నిర్వహిస్తున్నట్లు, సభ్యులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు భూక్యా కృష్ణా నాయక్, గుగులోత్ కుమార్ నాయక్, భూక్యా కృష్ణ నాయక్, బాధావత్ శ్రీనివాస్ నాయక్, భూక్యా నాగేశ్వ–రరావు, డుంగురోత్ శంకర్ నాయక్, లాకవత్ బాలు నాయక్, బానోతు హరిచంద్, బానోతు నాగేశ్వరరావు, భూక్యా సరోజినీ ,మాలోతు లచ్చు ,గుగులోతు బాలు నాయక్ లాకావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా తత్పరులు చలసాని శ్రీనివాస రావు

**సీనియర్ జర్నలిస్టు బంటు కృష్ణ**
**ఘనంగా సీనియర్ పాత్రికేయులు, పారిశ్రామిక వేత్త చలసాని శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు**
**కేక్ కట్ చేసి తెలియజేసిన జర్నలిస్టు మిత్రులు**



సూర్యాపేట టౌన్, జూన్ 10 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాస రావు నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని, అనాధలకు, అన్నార్తులను పలు సందర్భాల్లో ఆదుకున్నారని టియుడబ్ల్యుజె ఐజె–యు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు బంటు కృష్ణ అన్నారు. సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, సామాజిక సేవాతత్పరులు,టియు డబ్ల్యు - ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస రావు 57 వ జన్మదిన వేడుకలను సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు జర్నలిస్టు మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చలసాని శ్రీనివాస రావు కు సూర్యాపేట జర్నలిస్టు మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశా–రు. ఈ సందర్భంగా బంటు కృష్ణ మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అన్నా అని పిలిస్తే చాలు చలసాని ఆదుకుంటారని అన్నారు. చలసాని ఫౌండేషన్ ద్వారా వారి కుమారుడు, ఎన్నారై చలసాని రాజీవ్ గణేష్ ఉత్సవాలకు వినాయకుని విగ్రహాలు అందజేస్తున్నారని, క్రికెట్ పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎప్పుడు ఎవరికీ ఏ ఆపద వచ్చి నా వెంటనే దాతృత్వ హృదయాన్ని చాటుకునే గొప్ప వ్యక్తిత్వం గల మహోన్నత జర్నలిస్టు శిఖరం శ్రీనివాసరావు అన్నారు. కష్టాల్లో ఉన్నానని ఎవరు సంప్రదించినా తన చేతనైన సహాయం చేస్తూ అందరినీ ఆదుకుంటూ తన ఉదారతను చలసాని చాటుకుంటున్నారని చెప్పారు. సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా పేదవారిని ఆదుకోవడంలో చలసాని ఫౌండేషన్ తరపున చలసాని శ్రీనివాసరావు, ఆయన కుమారుడు ఎన్ఆర్ఐ చలసాని రాజీవ్ ముందువరుసలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యు జె ఐజెయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, సీనియర్ జర్నలిస్టు తల్లాడ చందన్, ప్రముఖ కార్టూనిస్ట్ పల్లె మణిబాబు, ఆర్టిస్ట్ ఆనంద్, ఎబిఎన్ మల్లేష్, రామకృష్ణ, కొండ్లె క్రిష్ణయ్య, జహీర్, రమేష్, ప్రవీణ్, ఫోటోగ్రాఫర్ బ్రహ్మచారి, , హెచ్ ఎంటివి నాగరాజు, తప్పి అనిల్, మామిడి శ్రవణ్, మామిడి శంకర్, ఆంధ్రజ్యోతి నాగరాజు, పడిసిరి వెంకట్, యోయో శంకర్, పాషా, వెంకటేష్, వలపట్ల రవి, కంఠం గౌడ్, పాషా, విక్రమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులు సమ్మేళ సభను జయప్రద చేయండి




ఖమ్మం వాస్తవ తెలంగాణ : జూన్ 12న వైరాలో రింగ్ రోడ్డు సెంటర్లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయండి జూన్ 12న వైరాలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయాలని సోమవారం కరపత్ర ఆవిష్క–రణ కార్యక్రమం నిర్వహించారు.ఉద్యమకారుల సంఘం నాయకులు కే అర్జున్ రావు మాట్లాడుతూ 1969 నుంచి 2014 వరకు జరిగిన తొలి మలిదశ ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమాలలో వేలాదిమంది అమరులైనారు. నెత్తిటి బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ కల సాకారమైనది. దురదృష్టవశాత్తు సొంతబిడ్డల స్వార్థపూరిత పాలనతో మళ్ళీ దోపిడీకి గురైనది. బలి చేశారుఅవమానపరిచారు. తెలంగాణ మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణను ఏడు లక్షల కోట్ల అప్పుల పాలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి ఉద్యమకారులను గౌరవించడానికి తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందరికీ సమానంగా అందించాలని ఆకాంక్షిస్తూ జూన్ 12న వైరాలో రింగ్ రోడ్డు సెంటర్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర ప్రసాదు ఎల్లదండి బాబు, ఎర్రమల కోటిరెడ్డి, పోటు మధు, పెద్దప్రోలు లక్ష్మయ్య, పూర్ణకంటి రామారావు, ఎదునూరి సీతారాములు, మోదుగు రాజు,కన్నెగంటి నాగేశ్వరావుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి: మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలోమల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు , అన్ని డివిజన్ ల కాలనీ , బస్తీల లలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రాలు అందజేసి అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రధానంగా మౌలాలి డివిజన్లోని ఆర్టీసీ కాలనీ లో గల రోడ్డు సమస్యను పరిష్కరించాలని , వినాయక్ నగర్ లోని దిన్ దయల్ నగర్ సంతోషిమాత దేవాలయం సమీపంలో గల బాక్స్ డ్రైనేజీ సమస్య, లోకాయుక్త నుండి అవసరమైన అనుమతులు పొందడం ద్వారా కాలనీలలో నిలిచిపోయిన డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి పనులు పరిష్కరించడం బలరాం నగర్ సీతారామ కాలనీలలో డిసిల్టింగ్ పనులు చేపట్టాలని రైల్వే లైన్ల సమీపంలోని ప్రాంతాల్లో భూగర్భ పైప్లైన్ పనుల కోసం రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవడం చెరువులలో దోమల ఫాగింగ్ కలుషిత నీటి సరఫరా మరియు కాంట్రాక్టర్ల నిర్వహణ లేకపోవడం వంటి సమస్యలను సంబంధిత అధికారులకు ప్రజా ఫిర్యాదులు స్వీకరించాలని. బీటీ,సీ సీ రోడ్ ప్యాచ్ వర్క్ లు పలు కాలనీలలో బాక్స్ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కూడలిల సుందరీకరణ, వంటి పలు అభివృద్ధి పనుల గురించి కులంకషంగా చర్చించి నూతన అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసి , టెండర్ అయి మధ్యలో ఆగిపోయిన పనులను పునరుద్ధరించుటకై , టెండరై ప్రారంభించబోయే పనుల కోసం , జరుగుతున్న పనులను, గురించి చర్చించారు. ఎవరైతే కాంట్రాక్టర్లు టెండర్లు పొంది పనులు పూర్తి చేయలేనటువంటి వారిని వెంటనే డిలీస్ట్ లో పెట్టాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు. కొన్ని పనులను వారం రోజులలో పూర్తి చేస్తామని, మరికొన్ని పనులకు టెండర్లను పిలుస్తామని అధికారులు ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు ఈ.ఈ లక్ష్మణ్, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యాదవ్, డి.ఈ. లౌక్య,అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీకాంత్, నవీన్, సత్యలక్ష్మి, సృజన శ్రీ,, దివ్య జ్యోతి, మధురిమ, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, కరంచంద్, మేకల రాము యాదవ్, అమినుద్దీన్, ప్రభాకర్ గౌడ్, శివకుమార్, శ్యామ్, సతీష్, బాలకృష్ణ, భాగ్యానంద్, ఉస్మాన్, ఇబ్రహీం, , మహేష్, సూర్య ప్రకాష్, మారుతి ప్రసాద్, ,నరసింగరావు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, బస్తీ ,కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో జూన్ 30న జాతీయ శతాధిక కవి సమ్మేళనం

సూర్యాపేట టౌన్,జూన్ 10(వాస్తవ తెలంగాణ న్యూస్) : శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో సూర్యాపేటలో నిర్వహించబోయే 136 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ను మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ప్రముఖ కవి, పాత్రికేయులు దేగల జనార్దన్ చేతుల మీదుగాఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జూన్ నెల 30వ తేదీ, ఆదివారం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్, ఎన్ హెచ్ - 65 విజయవాడ రోడ్ - సూర్యాపేటలో నిర్వహించ బడుతుందని కళావేదిక జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి తెలిపారు. నెల నెలా సాహితీ క్రతువు - నిరంతరం సాహిత్య ప్రభంజనం అనే నినాదంతో ముందుకు వెళ్తున్న ఐఎస్ఓ గుర్తింపు పొందిన, ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థగా గుర్తింపు పొంది,నాన్ స్టాప్ కార్యక్రమాలతో 28 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సంస్థ మన శ్రీ శ్రీ కళా వేదిక అని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని కవులు, కళాకారులు, రచయితలు తమ పేర్లను నమోదు చేసుకొని విజయవంతం చేయాలని, దీనికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదని, శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు



పోతుగంటి వీరాచారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండెపురి ఉపేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి లింగాల కవితా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు తూపురాణి వేంకట కృష్ణమాచార్యులు, కన్వీనర్ ఎస్.కె హమీద్ ఖాన్ , మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, ప్రధాన కార్యదర్శి నల్లగొండ జ్వాలా గిరీష్ , సహాయ కార్యదర్శి కుమారి శ్రీపాద అర్చనాదేవి , కార్యదర్శి దురుసోజు శ్రీనివాసాచారి, ప్రముఖ కవి, గేయ రచయిత ఆవుల వీరభద్రం, హలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి మొదట ఇండ్ల నిర్మాణం రెండవ విడత ఇళ్ల స్థలాలు ఇస్తాము

కూసుమంచి వాస్తవ తెలంగాణ: మొదట విడతలో ఇళ్లు...!రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..!! కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి : అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు....రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇళ్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు



తీరుస్తానన్నారు.
రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారు ఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి తో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు,

# నూకాలమ్మ మొక్కు తీర్చుకున్న పవన్ కళ్యాణ్.



ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బంపర్ మెజారిటీతో గెలుపొందింది.. 12న కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పవన్ కళ్యాణ్ కూడా మంత్రిగా ప్రమాణం చేస్తారని ప్రచారం జరుగుతోంది.. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ ఎలాంటి హడావుడి లేకుండా.. సైలెంట్ గా అనకాపల్లిలో పర్యటించి నూకాలమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అయితే.. ఎక్కడా ఎలాంటి హడావుడి లేకుండా, ఎవ్వరికీ అసౌకర్యం కలగకుండా పవన్ పర్యటించారు. కూటమి అధికారంలోకి వస్తే ముందుగా నూకాలమ్మ దర్శనం చేసుకుని ముక్కులు చెల్లించాకే పిఠాపురం వెళ్తానని అనకాపల్లి రోడ్ షోలో చెప్పిన పవన్ కళ్యాణ్.. గెలిచిన వెంటనే రాష్ట్రంలో మొదటి పర్యటనను అదే పెట్టుకున్నారు.. నిన్న ఢిల్లీలో రాష్ట్రపతి భవన్లో జరిగిన ప్రధాని ప్రమాణ స్వీకారానికి హాజరైన పవన్ కళ్యాణ్.. ఈ ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరి నేరుగా విశాఖపట్నానికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అనకాపల్లి వెళ్లి నూకాలమ్మని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. తిరుగులేని విజయం సాధించి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ పర్యటనలపై ప్రజల్లో మరింత ఆసక్తి నెలకొంది. గతంలోనే పవన్ ఎక్కడికి వచ్చినా పెద్ద సంఖ్యలో ఆయన అభిమానులు పార్టీ శ్రేణులు తరలి రావడం కనిపిస్తుంది. దానిని తోడు ప్రస్తుతం అధికారంలోకి వచ్చారు.. కాబట్టి సాధారణంగానే ప్రజల్లో పవన్ పాత్ర, పర్యటనలపై చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే పవన్ తన పర్యటన వేళ ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా చూసే ప్రయత్నం చేసినట్టుగా స్పష్టంగా అర్థ-మవుతుంది.ఎక్కడా కూడా కనీస సమాచారం బయటకు పోక్కకుండా ఆయన విశాఖలో ఏర్పాట్లు చేరుకున్నారు. విశాఖ ఎయిర్పోర్ట్ వచ్చేవరకు ఆయన పార్టీ నేతలకు కూడా సమాచారం లేదు. ఎయిర్పోర్ట్ అధికారుల ద్వారా మీడియాకు సమాచారం ఉన్నా, ఆయన వచ్చే సమయం ఖచ్చితంగా తెలియలేదు. పార్టీ నేతలను కూడా ఎయిర్ పోర్ట్ కు కూడా రావద్దని పవన్ సూచించినట్లు తెలుస్తోంది.

# జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కు పీసీసీ ఇవ్వాలి

మానూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్
సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మానూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ కు పీసీసీ అధ్యక్ష పదవి పగ్గాలు ఇవ్వాలని మానూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్ అన్నారు.తదుపరి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం అనేకం త్యాగాలు చేసిన కుటుంబం వారిదన్నారు. కాంగ్రెస్ అంటే ఒక విధే-యుడిగా ఉండి నిరంతరం పని చేశారన్నారు.పీసీసీ అవకాశం ఇస్తే ఒక బీసీ నాయకుడిగా సేవలందిస్తారని పేర్కొన్నారు.



# కేంద్రంలో మంత్రులకు శాఖల కేటాయింపు..

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదివారం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. మోదీతో పాటు 72 మంది ఎన్డీయే ఎంపీలు మంత్రులు, రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రమాణ స్వీకారం తర్వాత మంత్రుల కేటాయింపుపై రాజకీయ



వర్గాల్లో రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. మోడీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎవరికి ఏ శాఖ ఇచ్చారు? దీనిపై ఆసక్తి కలిగింది. మోదీ ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖలను కేటాయించింది. ఎవరికి ఏ శాఖ కేటాయించారో కేంద్రం అధికారికంగా ప్రకటించింది.

కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు
రాజ్‌నాథ్ -రక్షణశాఖ
అమిత్ షా %-% హోమ్ శాఖ
నిర్మలా సీతారామన్- ఆర్థికశాఖ
నితిన్ గడ్కరీ -రవాణాశాఖ
జేపీ నడ్డా -ఆరోగ్య శాఖ
జైశంకర్ %-% విదేశాంగశాఖ
మనోహర్‌లాల్ ఖట్టర్-గృహ నిర్మాణశాఖ, పట్టణాభివృద్ధి
శివరాజ్‌సింగ్ చౌహాన్ %-% వ్యవసాయశాఖ
అశ్వినివైష్ణవ్ -సమాచారశాఖ, రైల్వే శాఖ
జితన్ రామ్ మాంఝీ -చిన్న, మధ్య తరగతి పరిశ్రమల శాఖ
అజయ్, హర్ష్ మల్హోత్రా -రవాణాశాఖ సహాయ మంత్రులుగా
శ్రీపాదనాయక్ -పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి
సీఆర్ పాటిల్ %-% జలశక్తి శాఖ
రామ్మోహన్ నాయుడు %-% పౌర విమానయాన శాఖ
కుమారస్వామి %-% భారీ పరిశ్రమల శాఖ
గజేంద్ర సింగ్ షెకావత్ %-% పర్యాటక, సాంస్కృతిక శాఖ
ధర్మేంద్ర ప్రధాన్ %-% విద్యాశాఖ
కిరెన్ రిజిజు %-% పార్లమెంటరీ వ్యవహారాల శాఖ
చిరాగ్ పాశ్వాన్ %-% క్రీడా శాఖ
సురేష్ గోపి, రావ్ ఇందర్‌జీత్ సింగ్ (సహాయ మంత్రులు)
హర్దీప్ సింగ్ పూరి %-% పెట్రోలియంశాఖ
శ్రీపాద నాయక్ %-% విద్యుత్ శాఖ
మన్‌సుఖ్ మాండవీయ %-% కార్మికశాఖ,క్రీడలు
శోభా కరంద్లాజే %-% చిన్న, మధ్యతరహా సహాయ మంత్రి
జితిన్ రామ్ మాంజీ %-% చిన్న, మధ్యతరహా శాఖ
సురేష్ గోపి %-% టూరిజం శాఖ
పీయూష్ గోయల్ %-% వాణిజ్యం
గిరిరాజ్ సింగ్- జౌళిశాఖ
మాండవియా %-% కార్మిక శాఖ
శర్బానంద సోనోవాల్ %-% షిప్పింగ్
రవనీత్ బిట్టు %-% మైనార్టీ వ్యవహారాల సహాయమంత్రి
కిషన్‌రెడ్డి -బొగ్గు, గనుల శాఖ
బండి సంజయ్ %-% హోంశాఖ సహాయమంత్రి
శ్రీనివాసవర్మ %-% ఉక్కు, భారీ పరిశ్రమల సహాయమంత్రి
రాజీవ్ రంజన్ సింగ్ %-% పంచాయతీ, ఫిషరిష్
పెమ్మసాని చంద్రశేఖర్ %-% : గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయ శాఖ మంత్రి
ప్రహ్లాద జోషి %-% రెన్యూవబుల్ ఎనర్జీ
అన్నపూర్ణ దేవి %-% మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి
వీరేంద్ర కుమార్ %-% సామాజిక న్యాయం, సాధికారత శాఖ
పంకజ్ చౌదరి %-% ఆర్థిక శాఖ సహాయ మంత్రి
కృష్ణ పాల్ గుర్జర్ %-% సహకార శాఖ సహాయ మంత్రి
కీర్తివర్ధన్ సింగ్ %-% పర్యావరణ, విదేశాంగ శాఖ సహాయ మంత్రి
సతీష్ చంద్ర దూబే %-% బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి
దుర్గా దాస్ ఉకే %-% గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి
సుకాంత్ మజుందార్ %-% విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి సహాయ మంత్రి
తోఖాన్ సాహు %-% హౌసింగ్ , పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి
రాజభూషణ్ చౌదరి -జలశక్తి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి
నిముబెన్ జయంతిభాయ్ బంభానియా %-% వినియోగదారు, ఆహారం , ప్రజాపంపిణీ శాఖ మంత్రి
మురళీధర్ మోహోల్ %-% సహకార శాఖ సహాయ మంత్రి, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
జార్జ్ కురియన్ %-% మైనారిటీ, ఫిషరీస్, పశుసంవర్ధక , పాడి పరిశ్రమల సహాయ మంత్రి
పబిత్రా మార్గరీటా %-% విదేశాంగ శాఖ సహాయ మంత్రి , జౌళి శాఖ సహాయ మంత్రి

# ఖేడ్ లో మెగా లోక అదాలత్ లో 473 కేసులు పరిష్కారం



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో శనివారం డిఎస్పి సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిన కేసులను కోర్టుల చుట్టూ తిరుగుతున్న బాధితులకు మెగా లోకాదాలతో ఇరువార్గాల రాజీ మేరకు కేసులను పరిష్కరించుటకు లోక ఆదాలతో నిర్వహించారు.అనంతరం ఇందులో ఇరువర్గాల బాధితులు అంగీకారం మేరకు 473 కేసులు పరిష్కరిస్తున్నట్లు నారాయణఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ మందాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది లక్ష్మణ్ రావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి నరసింహారావు భోజిరెడ్డి సంగమేశ్వర్ రెడ్డి న్యాయవాది నారాయణఖేడ్ ఎస్సై విద్యా

# నీట్ ర్యాంకర్లకు సన్మానం



ఆర్మూర్ జూన్ 8 వాస్తవ తెలంగాణ న్యూస్ :నీట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఆర్మూర్ విద్యార్థులు చేపూర్ నిశాంత్, కోట సిరి లను ఈరవత్రి రాందాస్ ఫౌండేషన్ ట్రస్టు ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ట్రస్టు వ్యవస్తాపకులు, ప్రముఖ సీఏ ఈరవత్రి రాజశ-ఖర్ ట్రస్టు ప్రతినిధులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి శాలువలు, జ్ఞాపికలతో సత్కరించి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. నీట్ పరీక్షలో జాతీయస్తాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఆర్మూర్ కు గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. వైద్యులై ఆర్మూర్ ప్రాంతానికి సేవలందించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ట్రస్టు ప్రతినిధులు గోసికొండ అశోక్, లింబాద్రి గౌడ్, రాంప్రసాద్, చేపూర్ గణేష్, మల్లేశ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, భోజ గౌడ్, కోట నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట కేంద్రంలోజూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడుతున్న సమయంలో, నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్.టి.ఎ) ప్రకటించింది. ముందుగా జూన్ 14న అని ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.ప్రధానంగా ఎన్.టి.ఎ ను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గత పరీక్షలలో ఎన్.టి.ఎ.చేసిన ఘోర తప్పిదాలను, అవకతవకలు మళ్ళీ పునారవృతం అవుతున్నాయి.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ ఎంబిబిఎస్-బిడిఎస్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు 720. ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు ఇవ్వబడతాయి, అయితే ప్రతి తప్పు సమాధానానికి మొత్తం నుండి 1 మార్కు తీసివేయబడుతుంది, అయితే సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవు. అలాంటప్పుడు, 719 మరియు 718 వంటి మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదు. కానీ అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయి. ఈ ఏడాది ఫలితాలు గ్రేస్ మార్కింగ్ కోసం అని %చీూా% క్యాజువల్‌గా ఒక ప్రకటనలో తెలిపింది. కానీ ఈ ఏడాది పరీక్షకు ముందు %చీూా% ప్రచురించిన మార్గదర్శకాలలో ఎక్కడా ఈ గ్రేస్ మార్కింగ్ పథకం గురించి ప్రస్తావించలేదు.అంతేకాకుండా, ఒకే సెంటర్ నుండి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు ఉన్నాయి, యాదృచ్ఛికంగా 720 కి 720 వచ్చాయి. అంటే ఈ ఫలితాలును బట్టి అభ్యర్థులు ఇక నుండి ర్యాంకులు వచ్చిన ఆయా




ప్రైవేట్ కాలేజీలలో అడ్మిషన్ తీసుకోవలసి వస్తుంది, ఇది సిలబస్‌లో గణనీయమైన తగ్గింపు వంటి %చీూా% విధానాల కారణంగా. మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్టీఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీకరించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్-యూజీకి సంబంధించి కూడా ముందుకు వస్తోంది.ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తోంది. %చీూా%ని రద్దు చేయాలని మరియు ఇప్పటి వరకు దాని స్కామ్‌లన్నింటినీ విచారించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. %చీూా% ద్వారా విద్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని %ూఖీ×% దేశవ్యాప్తంగా విద్యార్థి సమాజానికి పిలుపునిస్తుంది. సమగ్రమైన విచారణ జరిపించి ,రీ - ఎగ్జామ్ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. నీట్ అవకతవకలు పై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రజనీకాంత్ విజయ్ రజినీకాంత్ కార్తీక్ వికాస్ సాయి కృష్ణ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు

# సదాశివపేట జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా .సదాశివపేట మండలం కారు రెండు లారీలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది ఆదివారం యు టర్న్ చేసే క్రమంలో ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో కారులోని ప్రయాణిస్తున్న ఒకరు లారీలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరికి గాయాలయ్యాయి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు అనంతరం సహాయక చర్యలు రేపటిని పోలీసులు హాస్పిటల్ కి తరలించారు మృతులు ఎప్పటి వరకు అనేది తెలియాల్సి ఉంది ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి వివరాలు చేయాల్సి ఉంది

# సదాశివపేటలో జీనియస్ స్కూల్ ప్రారంభోత్సవం విద్యలో అగ్రగామిగా సదాశివపేట కావాలి మున్సిపల్ చైర్మన్ అపర్ణ పాటిల్

సదాశివపేట వస్తావ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట




పట్టణంలో. మానవ జీవనానికి విద్య ఎంత అవసర మో సభ్య సమాజంలో సంస్కర వంతులను కూడా అంతే బాధ్యతతో తయారు



చదివించడం మంచి నిర్ణయం అన్నారు జీనియస్ పాఠశాలలో అత్యంత అనుభవైన క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులచే బోధించడం ద్వారా మంచిర్యాంక్ సాధించే అవకాశం ఉందని తెలిపారు ప్రభుత్వం తరఫున తమ తరఫున ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సిన




చేయాలని సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అపర్ణ పాటిల్ అన్నారు ఆదివారం జీనియస్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేటర్ విద్యను అందించుటకు ముందుకు వచ్చిన జీనియస్ పాఠశాల యజమానుం అభినందించారు గ్రామ ప్రాంతాలలో విద్యార్థులకు ఐఐటి జెనిట్ ఫౌండేషన్ కోర్సు అందిస్తామని పేర్కొన్నారు జిల్లాలలో జీనియస్ పాఠశాల నుంచి మంచిర్యాంక్ సాధించి పట్టణం కు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్. బిజెపి నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి రాజ్ కౌన్సిలర్ వొదెల మాణిక్ రావ్ పాఠశాల యజమాన్యం పోల.శ్రీనివాస్ పోల. వెంకటేష్ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి పట్టణంలో భారీ వర్షం రోడ్లన్నీ జలమయం



సంగారెడ్డి జిల్లా వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పట్టణంలో సోమవారం భారీ వర్షం కురిసినది రెండు గంటలకు పైగా వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పోతిరెడ్డిపల్లి చివరస్త వరకు రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు రోడ్లపై వర్షపు నిలిచిపోవడంతో మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారు. వర్షపు నీరు నిలవకుండా వర్షాలకు పడే ముందు మున్సిపల్ సిబ్బంది నాళాలను పరీక్ష చేసుకోవాలని ప్రజలు తెలిపారు. సోమవారం వర్షం పడడంతో ఓల్డ్ బస్టాండ్ అంగడి బజార్లో నీరు నిలిచిపోవడంతో కూరగాయల మార్కెట్ అంతా నీటిలో మునిగి పోయినది. మున్సిపల్ సిబ్బంది కూరగాయల మార్కెట్ను మంచిగా చేయాలని కోరారు.

# సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన.



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : నీటి పరీక్ష అవకతకథాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ నీటి పరీక్షలను రద్దుచేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో నాయకులు రజినీకాంత్ విజయ్ కార్తీక్ వికాస్ సాయి కృష్ణ రఘువరన్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు గోదావరి అంజిరెడ్డి





పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర బిజెపి కార్యాలయంలో సోమవారం కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ప్రస్తుత అధ్యక్షులు కిషన్ రెడ్డి ని మరియు మాజీ అధ్యక్షులు సంజయ్ ని మర్యాదపూర్వకంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి వారిని కలిసి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందినందుకు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసిన గోదావరి అంజిరెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమందర్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి జై శ్రీ మరియు దేశ పాండే తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఉన్నత పాఠశాలలకు 10/06/2024 నాడు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తపు కాల పంపిణీ కార్యక్రమం జరిగింది 11నాడు మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందిపాఠశాల ప్రారంభమయ్యే రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కచ్చితంగా అందజేయాలని మండల విద్యాధికారి శంకర్ తెలిపారుదాదాపు అన్ని పాఠశాలలకు 90% పాఠ్య పుస్తకాలు సరఫరా చేయడం జరిగిందిప్రతి విద్యార్థి కచ్చితంగా పాఠ్యపుస్తకాలు అందజేసే బాధ్యత ఆ పాఠశాల హెడ్మాస్టర్ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది

# విశ్రాంతి లేకుండా నిరంతరంగా బాల కార్మికులను బడిలో చేర్పించాలి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఈరోజు విశ్రాంత మండల విద్యాధికారి దండు అంజయ్య మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్లు పేదల గురువు అంజయ్యబాల కార్మికుల విజయగాథల పుస్తకాన్నిసంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి అందించారు. ఈ నెల 15న తన పదవి విరమణ సమావేశానికి హాజరుకావాలని కోరారు. పదవికి మాత్రమే విశ్రాంతి ఉందని, నిరంతరంగా విశ్రాంతి లేకుండా బాల కార్మికులను బడిలో చేర్పించడానికి కృషి చేయాలని పేద విద్యార్థులకు సహాయం చేయాలని అంజయ్యను చింతా ప్రభాకర్ కోరారు. 2016 నుండి సదాశివపేట మండలంలో ఉత్తమ బోధనకు బాల కార్మికులు బడిలో చేర్పించుటకు అందులో పేద బాలికలను కస్తూరిబా బాలిక పాఠశాలలో చేర్పించినందుకు డి. అంజయ్యను చింతా ప్రభాకర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ



పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్నా స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలి.




**జిల్లా డిఈఓ కీ వినతి పత్రం అందించినా ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నేతలు.**



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ..ఉప్పల్, ఇసిఐయల్ ,మేడ్చల్ జిల్లా ప్రాంతం లో అనేక ప్రైవేట్ పాఠశాల, కాలేజ్ లలో అధిక ఫీజు వసూలు చేస్తూ సామాన్య జనాలనూ దోపిడి చేస్తున్నారు. విచ్చలవిడిగా అనుమతి లేని కాలేజీలు, స్కూల్స్ పుట్టాగొడుగుల్లా పుట్టుక వస్తున్నాయి. వీటి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి అని మేడ్చల్ జిల్లా డిఈఓ కీ ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటెసీ లింగస్వామి, ఉప్పల్ అసెంబ్లీ ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ కిషోర్ బండిరాల , రాజేష్ కుమార్,సాయి, ఈశ్వర్, పాల్గొనడం జరిగింది.

# కార్యకర్తల కుటుంబాలను కలిసిన నీలం మధు





పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బాలు గారి శ్రీనివాస్ కూతురు అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న నీలం మధు వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. యువసేన సభ్యులు నారబోయిన నర్సింగరావు గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం పై నుండి పడి గాయపడగా పరామర్శించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028